## ఎడిటర్ వ్యూ

# యుద్ధం వేళ ఉక్రెయిన్‌లో కీలక మార్పు.. కొత్త ప్రధానిగా సెర్హీ కోరెట్స్కీ

రష్యాతో భీకర యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఉక్రెయిన్‌లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. దేశ నూతన ప్రధానమంత్రిగా ఇంధన రంగ నిపుణుడు సెర్హీ కోరెట్స్కీ నియమితులయ్యారు. ఆయన నియామకానికి ఉక్రెయిన్ పార్లమెంట్ గురువారం ఆమోదముద్ర వేసింది. దేశ ఇంధన మౌలిక సదుపాయాలపై రష్యా దాడులు తీవ్రతరం చేస్తున్న నేపథ్యంలో, ఈ రంగానికి చెందిన అనుభవజ్ఞుడికి ప్రధాని పగ్గాలు అప్పగించడం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రధాని యూలియా స్విరిడెంకో తన పదవికి రాజీనామా చేయగా, ఆమె స్థానంలో ప్రభుత్వ రంగ ఇంధన సంస్థ 'నాఫ్టోగాజ్' సీఈఓగా పనిచేస్తున్న సెర్హీ కోరెట్స్కీ పేరును జెలెన్‌స్కీ ప్రతిపాదించారు. పార్లమెంట్ సభ్యులు ఈ ప్రతిపాదనను ఆమోదించారు. 2022లో రష్యా పూర్తిస్థాయి దండయాత్ర ప్రారంభించిన తర్వాత ఉక్రెయిన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మూడో వ్యక్తిగా కోరెట్స్కీ నిలిచారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే కోరెట్స్కీ తన ప్రాధాన్యతలను స్పష్టం చేశారు. "ఉక్రెయిన్ రక్షణ దళాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయడం, రక్షణ పరిశ్రమల అభివృద్ధిని వేగవంతం చేయడం, రాబోయే శీతాకాలాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడం మా ప్రథమ కర్తవ్యం" అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. వీటితో పాటు సామాజిక బాధ్యతలను నెరవేర్చడం, యూరోపియన్ యూనియన్‌లో చేరే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యాలని ఆయన వివరించారు. 48 ఏళ్ల కోరెట్స్కీకి ఇంధన రంగంలో అపార అనుభవం ఉంది. అయితే, ఆయనకు గతంలో ఎలాంటి రాజకీయ పదవుల అనుభవం లేదు. రష్యా దాడుల నడుమ దేశ ఇంధన స్థిరత్వాన్ని కాపాడటంలో నాఫ్టోగాజ్ సీఈఓగా ఆయన కీలక పాత్ర పోషించారు.

# ఏపీలో ఈ నెల 22న 'తల్లికి వందనం' నిధులు విడుదల...

- మొదటి పేజి తరువాయి

ఒక్కో బిడ్డకు ఏటా రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుంది.

**నిధుల కేటాయింపు, చెల్లింపు విధానం**

ప్రతి విద్యార్థికి అందించే రూ.15,000 ఆర్థిక సహాయం నుంచి రూ.2,000 పాఠశాలలు, జూనియర్ కళాశాలల నిర్వహణ, పారిశుధ్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం మినహాయిస్తారు. మిగిలిన రూ.13,000 నేరుగా అర్హులైన తల్లుల ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఈ ప్రక్రియ ద్వారా నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, తల్లులను ఆర్థికంగా ప్రోత్సహించడం కూడా ప్రభుత్వ ఉద్దేశం.

**పథకానికి అర్హతలు ఇవే:**

'తల్లికి వందనం' పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన అర్హత నిబంధనలను నిర్దేశించింది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు (గ్రా+వాజె) శాఖ ఆరు దశల ధ్రువీకరణ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది.

ఆదాయం: గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ నెలసరి ఆదాయం రూ.10,000, పట్టణ ప్రాంతాల్లో రూ.12,000 మించకూడదు.

భూమి: మాగాణి అయితే 3 ఎకరాల లోపు, మెట్టభూమి అయితే 10 ఎకరాల లోపు ఉండాలి. రెండూ కలిపి ఉన్నా 10 ఎకరాల పరిమితికి లోబడే ఉండాలి.

వాహనం: కుటుంబంలో ఎవరి పేరు మీదా నాలుగు చక్రాల వాహనం ఉండరాదు. అయితే, టాక్సీ, ట్రాక్టర్, ఆటోలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు.

విద్యుత్ వినియోగం: కుటుంబం నెలసరి విద్యుత్ వినియోగం సగటున 300 యూనిట్లకు మించరాదు. దీని కోసం గత 12 నెలల సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

ఆస్తి: పట్టణ ప్రాంతాల్లో నివసించే కుటుంబానికి 1000 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో మున్సిపల్ ఆస్తి ఉండకూడదు.

ప్రభుత్వ ఉద్యోగం: కుటుంబ సభ్యుల్లో ఎవరూ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా లేదా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగిగా ఉండరాదు. ప్రభుత్వ పింఛనుదారులకు కూడా ఇది వర్తించదు. పారిశుధ్య కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, నిర్దేశిత ఆదాయ పరిమితి లోపు జీతం తీసుకునే వారికి మినహాయింపు ఉంటుంది.

ఆదాయ పన్ను: కుటుంబంలో ఏ ఒక్క సభ్యుడు కూడా ఆదాయపు పన్ను చెల్లింపుదారుగా ఉండకూడదు.

చదువు: విద్యార్థులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన పాఠశాల/జూనియర్ కళాశాలలో చదువుతూ ఉండాలి. ఐటీఐ, పాలిటెక్నిక్, ట్రిపుల్ ఐటీ వంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే కోర్సులకు ఈ పథకం వర్తించదు.

**ప్రత్యేక నిబంధనలు, చెల్లింపులు**

అనాథలు: స్వచ్ఛంద సంస్థల ద్వారా పాఠశాలల్లో చేరిన అనాథలు, వీధి బాలలు ఈ పథకానికి అర్హులే. సంబంధిత జిల్లా కలెక్టర్ వారి తరఫున గార్డియన్-ఆపరేటెడ్ బ్యాంకు ఖాతాను తెరిచి, నిధులు సక్రమంగా అందేలా పర్యవేక్షిస్తారు.

ఆర్టీఈ విద్యార్థులు: విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) కింద ప్రైవేట్ పాఠశాలల్లో చేరిన విద్యార్థుల విషయంలో, ప్రభుత్వం నిర్దేశించిన ఫీజును నేరుగా పాఠశాల యాజమాన్యానికి చెల్లిస్తారు. ఆ మొత్తం పోగా ఏమైనా మిగిలితే, దానిని తల్లి ఖాతాలో జమ చేస్తారు.

ఇతర స్కాలర్‌షిప్‌లు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు పొందుతున్నట్లయితే, ఆ పథకం కింద వచ్చే మొత్తాన్ని మినహాయించి, మిగిలిన బ్యాలెన్స్ మొత్తాన్ని 'తల్లికి వందనం' కింద చెల్లిస్తారు.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?.. కేంద్రానికి కాంగ్రెస్ కీలక విజ్ఞప్తి

- మొదటి పేజి తరువాయి

నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు..

- స్టెనో నుంచి సబ్ రిజిస్ట్రార్ వరకు ఉద్యోగ ప్రస్థానం
- ఉమ్మడి రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు పోస్టింగ్‌ల వివరాలు
- వరుస బదిలీలతో సాగిన అధికారిక ప్రయాణం
- అక్రమాస్తులపై వస్తున్న ఆరోపణలు.. నిజానిజాలపై ప్రశ్నలు
- పత్రాలు, ఆధారాల సేకరణలో పెన్ పవర్ ప్రత్యేక బృందం

**ఏలూరు జిల్లా భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించిన ఆరోపణలపై పెన్ పవర్ నిర్వహిస్తున్న ప్రత్యేక ఇన్వెస్టిగేషన్ టీం కథనాల శ్రేణిలో ఎపిసోడ్-3 .**

**స్టెనోగా ప్రారంభమైన ఉద్యోగ జీవితం.. సబ్ రిజిస్ట్రార్‌గా వరుస పోస్టింగులు.. ఇప్పుడు వక్ర మార్గంలో కోట్ల విలువైన ఆస్తులపై వస్తున్న ఆరోపణలు. ఇవన్నీ చట్టబద్ధ ఆదాయంతోనే సమకూరాయా? లేక ఇతర ఆదాయ వనరులు ఉన్నాయా? అనే ప్రశ్నలకు సమాధానాల కోసం పెన్ పవర్ ప్రత్యేక ఇన్వెస్టిగేషన్ టీం ఆస్తుల చిట్టా దుమ్ము దులుపుతుంది.. ఈ క్రమంలో విస్తుపోయే నిజాలు ఒక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఎడిటర్, పెన్ పవర్ జూలై 16:**

ఈ ఎపిసోడ్‌లో సంబంధిత అధికారి ఉద్యోగ ప్రస్థానం, ఆయనపై వస్తున్న ఆస్తుల ఆరోపణలు, వాటి వెనుక ఉన్న ప్రశ్నలను పరిశీలిస్తోంది. సమాచారం ప్రకారం వి. రాఘవేంద్ర ప్రసాద్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో స్టెనోగా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవలు ప్రారంభించిన ఆయన, అనంతరం పదోన్నతితో 2017లో (ఇప్పటి తెలంగాణ రాష్ట్రంలో) అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో హైదరాబాద్ ఎస్.ఆర్. నగర్ డీఐజీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేశారు. తర్వాత 2018లో చిట్యాల సబ్ రిజిస్ట్రార్‌గా తొలి పోస్టింగ్ పొందారు. అక్కడ 2018--2019 వరకు విధులు నిర్వహించిన అనంతరం, రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ని ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అక్కడ 2019 నుంచి 2022 వరకు పనిచేశారు.

ఆ తర్వాత 2022 నుంచి 2024 వరకు అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తించారు. అనంతరం 2024లో భీమడోలు సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టి ప్రస్తుతం కొనసాగుతున్నారు.

ఇంతవరకు ఉద్యోగ ప్రస్థానంలో, ముఖ్యంగా సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన పేరుతో కాకుండా కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లపై కూడా ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విజయవాడ నగరంలో కుమారుడి పేరుతో హోటల్, తండ్రి పేరుతో ఇతర ఆస్తులు, బంధువుల పేర్లపై మరిన్ని ఆస్తులు ఉన్నాయనే సమాచారం పెన్ పవర్ పరిశీలనలోకి వచ్చింది. అయితే ఈ ఆస్తులన్నీ చట్టబద్ధ ఆదాయంతోనే సమకూరాయా? లేక ఇతర ఆదాయ వనరులు ఏమైనా ఉన్నాయా? అనే అంశాలపై స్పష్టత అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత పత్రాలు, రిజిస్ట్రేషన్ రికార్డులు, ఇతర ఆధారాలను సేకరించి వాస్తవాలను వెలికితీసేందుకు పెన్ పవర్ ప్రత్యేక దర్యాప్తు కొనసాగిస్తోంది.

**ఎపిసోడ్ -4లో..**

**విజయవాడలో హోటల్ ఎవరి పేరుతో కొన్నారు..? పెట్టుబడి ఎంత..?**

**రిజిస్ట్రేషన్ పత్రాలు ఏమి చెబుతున్నాయి..?**

**చదువుతూనే ఉండండి పెన్ పవర్ తెలుగు దినపత్రిక**

# రాష్ట్రాన్ని దోచేస్తున్నారు.. అప్పుల్లో రికార్డులు సృష్టిస్తున్నారు

వైసీపీ అధినేత జగన్ అధ్యక్షతన ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేసిన జగన్... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉభయ సభల్లో గళం విప్పాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసీపీ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోటీ పరీక్షలు నిర్వహించకుండానే డీఎస్సీ పోస్టులను భర్తీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఒక పెద్ద స్కామ్ అని ఆరోపించారు. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకోవడానికి ప్రత్యేకంగా జీవోలు తెచ్చి... ఆ పని పూర్తికాగానే జీవోలను రద్దు చేశారన్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్లు సైతం వారి చేతుల్లోనే ఉన్నాయని, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్, జూడో సంఘానికి నారా లోకేశ్ తోడల్లుడు భరత్ గౌరవ అధ్యక్షుడిగా ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా దోచిపెడుతున్నారని జగన్ మండిపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణంలో చదరపు అడుగుకు రూ. 20,000 పైనే ఖర్చు చూపిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా దోపిడీ చేస్తున్నారని, భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)కు ఒప్పుకోని రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "వైసీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ. 5,000 కోట్ల విలువతో నిర్మితమైన రామాయపట్నం పోర్టును కేవలం రూ. 1,500 కోట్లకే ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం పెద్ద కుంభకోణం కాదా? ఇలాంటి ఆదాయ వనరులను ప్రైవేటుకు ఇస్తే రాష్ట్రానికి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది?" అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అప్పులు చేయడంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోందని జగన్ ధ్వజమెత్తారు. ఎఫ్ఆర్‌బీఎం చట్టం పరిమితులను సైతం ఉల్లంఘించి గత రెండేళ్లలోనే రూ. 3.6 లక్షల కోట్ల భారీ అప్పులు చేశారని ఆరోపించారు. ఇంత అప్పు తెచ్చినా... ప్రజలకు, రాష్ట్రానికి చేసింది మాత్రం శూన్యమని విమర్శించారు. ఇసుక, మైన్స్, లిక్కర్ ఇలా ప్రతి రంగంలోనూ మాఫియా రాజ్యమేలుతోందని ఆరోపించారు.

# సొంత పార్టీ నేతపై వేటు.. అవినీతికి పాల్పడే మంత్రులు, ఉద్యోగులకు సీఎం విజయ్ వార్నింగ్

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన పాలనా దృక్పథం ఏంటో మరోసారి చూపించారు. అవినీతి, అధికార దుర్వినియోగంపై తన మంత్రులకు, ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తన ప్రభుత్వంలో లంచాలకు, అవినీతికి తావులేదని... తప్పు చేసిన వారికి రెండో అవకాశం ఉండే ప్రసక్తే లేదని ఈరోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజలకు పూర్తి పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే తమ లక్ష్యమని చెప్పారు.

సొంత పార్టీ నేతపైనే వేటు: ఇటీవల తమిళనాడు వెల్ఫేర్ అసోసియేషన్ చెంగల్పట్టు ఈస్ట్ జిల్లా జాయింట్ సెక్రటరీ వీరాస్వామి (టీవీకే పార్టీ) లంచం తీసుకుంటున్నట్లు ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. దీనిపై తీవ్ర రాజకీయ విమర్శలు రావడంతో... విజయ్ ఏమాత్రం ఉపేక్షించకుండా ఆయనను పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని పదవుల నుంచి తక్షణమే తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అనంతరం పోలీసులు కూడా వీరాస్వామిని అరెస్ట్ చేశారు.

ఇటీవల కరూర్‌లో జరిగిన ప్రజాసభలో విజయ్ మాట్లాడుతూ ప్రజలకు కొండంత భరోసా ఇచ్చారు. "ఎవరైనా లంచం అడిగితే నిర్భయంగా 'ఇవ్వను' అని చెప్పండి. మీ వెనుక నేను ఉంటాను. ఒకవేళ ఇంకా ఒత్తిడి చేస్తే... ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న విజయ్ మా వెన్నంటి ఉన్నాడని ధైర్యంగా చెప్పండి" అంటూ ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ప్రజా ప్రభుత్వంలో అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడానికి తాము కట్టుబడి ఉన్నామని... ప్రజల సహకారంతోనే ఈ మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సొంత పార్టీ కీలక నేతపైనే కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా... అవినీతి విషయంలో తాను ఎంత కఠినంగా ఉంటానో విజయ్ చెప్పకనే చెప్పినట్లయింది.

## ఇస్రో శాస్త్రవేత్తల రాజీనామాల అంశంపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

కుడంకుళం అణు విద్యుత్ కేంద్రానికి సంబంధించిన డేటా లీక్ వ్యవహారం, ఇస్రోలో కీలక శాస్త్రవేత్తల రాజీనామాలను నియంత్రించేందుకు ప్రవేశపెట్టిన నూతన విధానంపై వ్యక్తమవుతున్న ఆందోళనలపై కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ స్పందించారు. ఈ రెండు అంశాల్లోనూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టుల భద్రతకు, పురోగతికి ఎలాంటి విఘాతం కలగదని ఆయన భరోసా ఇచ్చారు.

ఇటీవల 'వరల్డ్ లీక్స్' అనే రాన్సమ్‌వేర్ గ్రూప్, కుడంకుళం అణు విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన సుమారు 19,000 ఫైళ్లను డార్క్ వెబ్‌లో బహిర్గతం చేసినట్లు వార్తలు వచ్చాయి. సుమారు 14.3 జీబీ డేటా కలిగిన ఈ ఫైళ్లలో ప్లాంట్ బ్లూప్రింట్లు, సరఫరాదారుల వివరాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. దీనిపై మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ, ప్లాంట్‌కు సంబంధించిన ఎటువంటి సున్నితమైన సమాచారం లీక్ కాలేదని, వ్యూహాత్మక భద్రతకు ఎలాంటి ముప్పు లేదని తేల్చిచెప్పారు. ఈ డేటా లీక్ అనేది ప్లాంట్ కాంట్రాక్టర్లలో ఒకరికి చెందిన థర్డ్-పార్టీ సర్వర్ నుంచి పాక్షికంగా జరిగినట్లు గుర్తించామని, దీనిపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని వివరించారు. మరోవైపు, గగన్‌యాన్ వంటి కీలక ప్రాజెక్టులలో విధులు నిర్వహిస్తున్న గ్రూప్ 'ఏ' శాస్త్రవేత్తలు, సాంకేతిక ద సిబ్బంది రాజీనామాలను తక్షణమే ఆమోదించవద్దని అంతరిక్ష విభాగం జులై 14న ఒక మెమో జారీ చేసింది. దీనిపై మంత్రి మాట్లాడుతూ, ఇది కేవలం పరిపాలనాపరమైన నిర్ణయమని, ఉన్నత స్థాయిలో బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునేందుకే ఈ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'చాలామంది వస్తుంటారు, పోతుంటారు' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ సైతం ఈ నిర్ణయం వల్ల ప్రాజెక్టుల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని స్పష్టం చేశారు.

# న్యూజిలాండ్‌లో భూకంపం... సునామీ హెచ్చరిక జారీ

- మొదటి పేజి తరువాయి

భయాందోళనలకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే, ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఫియోర్డ్‌ల్యాండ్ రీజియన్‌లోని టె అనౌకు 40 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంపం కారణంగా మిల్‌ఫోర్డ్ సౌండ్ నుంచి ప్యూసెగుర్ పాయింట్ వరకు ఉన్న దక్షిణ దీవి పశ్చిమ తీరానికి సునామీ హెచ్చరికలు జారీ చేశారు. సముద్రపు అలలు తీరప్రాంతాల్లోకి చొచ్చుకువచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు తక్షణమే ఎత్తైన ప్రదేశాలకు లేదా లోతట్టు ప్రాంతాల నుంచి దూరంగా వెళ్లాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నడిచి, పరిగెత్తి లేదా సైకిళ్లపై సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

ఆస్ట్రేలియన్, పసిఫిక్ టెక్టానిక్ ప్లేట్ల సరిహద్దులో న్యూజిలాండ్ ఉండటంతో ఇక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. 2011లో సంభవించిన క్రైస్ట్‌చర్చ్ భూకంపం 185 మందిని బలిగొన్న విషయం తెలిసిందే. తాజా భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ప్రధాన ఆస్తి నష్టం గానీ జరిగినట్లు ఇంకా సమాచారం అందలేదని, పరిస్థితిని సమీక్షిస్తున్నామని జాతీయ అత్యవసర నిర్వహణ ఏజెన్సీ (ఎన్ఈఎంఏ) అధికారులు తెలిపారు.

# డ్రగ్స్ కేసులో తెలంగాణ ఎమ్మెల్సీ కుమారుడు..?

హైదరాబాద్‌లో డ్రగ్స్ వ్యవహారం మరోసారి కలకలం రేపింది. నగరంలోని మంగళ్‌హాట్ ప్రాంతంలో పోలీసులు జరిపిన దాడిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పి. వెంకట్రామ్ రెడ్డి కుమారుడు భరత్ రాజ్ రెడ్డితో పాటు మరో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే, తన కుమారుడు డ్రగ్స్ వినియోగించలేదని, అతడిని అరెస్ట్ చేయలేదని ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. ఐఏఎన్ఎస్ కథనం మేరకు.. బుధవారం రాత్రి మంగళ్‌హాట్‌లో ఓ ముఠా గంజాయి, హ్యాష్ ఆయిల్ కొనుగోలు చేసి సేవిస్తోందని తెలియడంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో భరత్ రాజ్ రెడ్డి, అభిషేక్, యునిత్‌లను పట్టుకోగా, మరో నలుగురు పరారయ్యారు. వారి వద్ద నుంచి 24 గ్రాముల హ్యాష్ ఆయిల్, 22 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురిని మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, రక్త నమూనాలను సేకరించారు. అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి పంపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న సోని, వంశీ, మనోజ్, తులిజాల కోసం గాలిస్తున్నారు.

కాగా, ఈ ఆరోపణలను ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తన కుమారుడు భరత్ రెడ్డి డ్రగ్స్ తీసుకున్నాడని, అతడిని అరెస్ట్ చేశారని వస్తున్న వార్తల్లో నిజం లేదని ఓ ప్రకటనలో తెలిపారు. "ఒక కామన్ ఫ్రెండ్ ఫోన్ కాంటాక్ట్ లిస్ట్‌లో నంబర్ ఉండటంతో, డ్రగ్స్ కేసుకు సంబంధించి విచారణకు సహకరించాలని పోలీసులు మా ఇంటికి వచ్చారు. విచారణలో నా కుమారుడు డ్రగ్స్ తీసుకోలేదని తేలింది. అతడిని అరెస్ట్ చేయలేదు" అని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో తరచూ డ్రగ్స్ కేసులు నమోదవుతుండటంతో పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు.

**అమరావతిలో జగన్నాథ రథయాత్ర..**

# బంగారు చీపురుతో ఊడ్చి సేవ చేసిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

ఈ మహోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి పి.నారాయణ, స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, వేలాదిగా భక్తులు పాల్గొని రథాన్ని లాగారు. ఈ సందర్భంగా, అమరావతి బృహత్ ప్రణాళిక చిత్రపటాన్ని శిరస్సుపై ధరించి, రాజధాని నగరం విశ్వనగరంగా ఎదగాలని ఆయన జగన్నాథ స్వామిని ప్రార్థించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. దేశంలో పూరీ జగన్నాథ రథయాత్రకు ఎంతో విశిష్టత ఉందని, అందరూ అక్కడికి వెళ్లలేరని, అలాంటిది తొలిసారిగా అమరావతిలో ఈ యాత్ర నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఈ యాత్రలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఇకపై ప్రతిఏటా అమరావతిలో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తామని ఇస్కాన్ ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఇస్కాన్, అక్షయపాత్ర ఫౌండేషన్‌లు అందిస్తున్న సేవలను చంద్రబాబు కొనియాడారు. దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో 25 వేలకు పైగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షయపాత్ర నాణ్యమైన ఆహారాన్ని అందిస్తోందని తెలిపారు. ప్రపంచంలోనే ఇంత పెద్ద ఎత్తున 500 కోట్ల మందికి ఆహారం అందించడం అరుదైన విషయమని ప్రశంసించారు. ఏపీలో 10 సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా రోజూ 1.80 లక్షల మంది విద్యార్థులకు భోజనం అందిస్తున్నట్లు వివరించారు.

ఆధునిక జీవనశైలి వల్ల ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావిస్తూ, మానవ సంబంధాలు తగ్గి సామాజిక మాధ్యమాల ప్రతికూల ప్రభావం కుటుంబాలపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా కొన్ని కుటుంబాల్లో ఆత్మహత్యలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, జీవితాల్లో ఒత్తిడిని దూరం చేసుకోవాలంటే ఆధ్యాత్మికత ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. "మైక్రో ఫ్యామిలీలు కాదు, ఉమ్మడి కుటుంబాలు కావాలి. అదే మన భారతీయ సంప్రదాయం" అని ఆయన పిలుపునిచ్చారు. సమాజం ప్రశాంతంగా ఉండటానికి దేవాలయాలు దోహదపడతాయని, అందుకే రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. భారతీయ సంస్కృతిని కాపాడేందుకు ఇస్కాన్ వంటి సంస్థలతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు మేలు చేయడమే తమ ప్రభుత్వ సంకల్పమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. జగన్నాథ రథయాత్ర తలపెట్టగానే అమరావతిలో వర్షం కురిసి వాతావరణం చల్లబడటం శుభసూచకమని అన్నారు. ఆ జగన్నాథ స్వామి కృప రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

## సర్ ప్రోగ్రాం పై ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్




**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 16**

గురువారం ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అమరావతి నుంచి సర్ ప్రోగ్రాం మీద జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి కలెక్టర్ కార్యాలయంలోని విసీ హాల్ నుండి హాజరై జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన సర్ ప్రోగ్రాం వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వివేక్ యాదవ్ మాట్లాడుతూ జాగ్రత్తగా సర్ ప్రోగ్రాం ని నిర్వహించాలని ఇప్పటివరకు జరిగిన నమోదు ప్రక్రియను ఒకసారి వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటరమణ, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.



## మందుబాబులకు షాక్..

# మద్యం రేట్లకు రెక్కలు..!

### అధిక రేట్లకు మద్యం అమ్మకాలు
### ఎమ్మార్పీ కంటే 20 రూపాయలు అధికంగా వసూలు
### సామాన్యుడి జేబుకు చిల్లు
### పట్టి పట్టనట్టు వదిలేస్తున్న ఎక్సైజ్ అధికారులు
### బెల్ట్ షాపును తలపిస్తున్న లైసెన్సుడ్ మద్యం దుకాణం



**పెన్ పవర్ తర్లుపాడు జూలై 16.**

తర్లుపాడు మండలం తర్లుపాడు గ్రామంలో మద్యం షాపులో ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. కొద్ది రోజులుగా తల్లిపాడులోని మద్యం షాపులో అధిక ధరలకు మద్యం అమ్ముతూ దోపిడీ చేస్తున్నారని మందు ప్రియులు ధ్వజం ఎత్తుకున్నారు. క్వార్టర్ పై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్న పట్టించుకునే నాధుడే లేదని మద్యం ప్రియులు మండిపడుతున్నారు. క్వార్టర్ పై 20 రూపాయలు అదనంగా వసూలు చేయడంతో పాటు కొన్ని బ్రాండ్లను బెల్ట్ షాపులకు తరలిస్తూ మద్యం దుకాణాల్లో మాత్రం విక్రయించడం లేదని వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉన్నారని దీంట్లో మర్మం ఏమిటో అని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ కంటే అదనపు రేట్లకు మద్యం విక్రయిస్తే అది చట్టరీత్యా నేరమని తెలిసినా వాళ్ళ పని వాళ్ళు చేసుకుంటూ పోతున్నారు. కొనుగోలుదారుడు నుంచి అదనపు రేట్లు తో డబ్బులు వసూలు చేసిన, అధిక ధరలకు అమ్మకాలు జరిపిన ఎక్సైజ్ శాఖ నుంచి 5 లక్షలు జరిమానా విధిస్తారని తెలిసిన కూడా నిమ్మకు నీరుతున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. మద్యం షాపు దుకాణదరుడికి ఎక్స్ఛేంజ్ అధికారులు కొమ్ము కాస్తున్నారని ఆరోపణ కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ మద్యం దుకాణంలో ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరపాలంటూ మద్యం ప్రియులు కోరుతున్నారు.

## రామాయపట్నం పోర్టు అమ్మడం కాదు....

# అభివృద్ధి కోసమే పిపిపి విధానం...

### ప్రభుత్వ ఆధీనంలోనే పోర్టు వ్యవహారాలు
### యువతకు ఉపాధి లక్ష్యమే ప్రభుత్వ నిర్ణయం
### కందుకూరును నెల్లూరులో కలిపినప్పుడు ఈ నోళ్లు ఏమయ్యాయి
### వైసిపి అసత్య ప్రచారాలు నమ్మొద్దు
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

రామాయపట్నం పోర్టును ప్రైవేటుకు అమ్మడం లేదని, కేవలం వేగవంతమైన అభివృద్ధి, నిర్వహణ కోసం మాత్రమే ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పిపిపి) విధానాన్ని అమలు చేస్తున్నామని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ నేతలు పోర్టు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ, రామాయపట్నం పోర్టుకు సంబంధించిన భూములు, ఆస్తులు, పరిపాలన అన్నీ ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతాయని తెలిపారు. భూములను విక్రయించడం కాదని, అవసరానికి అనుగుణంగా లీజుకు మాత్రమే ఇస్తామని స్పష్టం చేశారు. పోర్టు అభివృద్ధికి భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతున్నందున రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా పిపిపి విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు.ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టులో ప్రారంభ దశలో 12 శాతం వాటా ఉంటుందని, భవిష్యత్తులో అది 25 శాతానికి పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ముందస్తుగా రూ.1,500 కోట్ల అడ్వాన్స్‌ను పొందుతుందని, ప్రతి ఏడాది సుమారు రూ.150 కోట్ల వరకు అదనపు ఆదాయం సమకూరుతుందని వివరించారు. పోర్టులో ప్రస్తుతం నాలుగు బెర్తుల నిర్మాణానికే దాదాపు రూ.5 వేల కోట్లు అవసరమవుతున్నాయని, మిగిలిన 14 బెర్తులు నిర్మించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలంటే మరింత భారీ పెట్టుబడులు అవసరమవుతాయని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో పిపిపి విధానమే ఉత్తమ ప్రత్యామ్నాయమని అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో పోర్టు పనులు సగం వరకు మాత్రమే పూర్తయ్యాయని ఆరోపించిన ఎమ్మెల్యే, భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయడం, ఆర్ అండ్ ఆర్ కాలనీలను అభివృద్ధి చేయడం వంటి కీలక పనులు కూటమి ప్రభుత్వ హయాంలోనే జరిగాయని చెప్పారు.

వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరిన ఆయన, "గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను విక్రయించింది జగన్ ప్రభుత్వం కాదా? చంద్రబాబు శంకుస్థాపన చేసిన మేజర్ పోర్టును మైనర్ పోర్టుగా మార్చింది ఎవరు? కందుకూరును నెల్లూరు జిల్లాలో కలిపి ప్రజలకు అన్యాయం చేసినప్పుడు ఎందుకు మాట్లాడలేదు?" అంటూ ప్రశ్నించారు.ఇరిగేషన్ రంగంలో కూడా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఎమ్మెల్యే విమర్శించారు. అన్నమయ్య డ్యాం, గుండ్లకమ్మ జలాశయం గేట్లు కొట్టుకుపోవడం వల్ల ప్రాణనష్టం, వేల ఎకరాల్లో పంట నష్టం సంభవించిందని, ఇది వైసీపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.

పిపిపి విధానం అమలుతో రామాయపట్నం పోర్టు వేగంగా అభివృద్ధి చెంది, భవిష్యత్తులో పారిశ్రామిక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని, వేలాది మంది యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

పోర్టును ముట్టడిస్తామంటూ వైసీపీ నేతలు చేస్తున్న హెచ్చరికలను ప్రజలు పట్టించుకోవద్దని, పనులను మధ్యలో వదిలేసిన వారే ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ సారథ్యంలో రామాయపట్నం పోర్టును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, నాదెళ్ల వెంకటరమణయ్య, కూనం నరేంద్ర, షేక్ రూబీ, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

### - ఎమ్మెల్యే ప్రజాదర్బార్ కార్యక్రమంలో 75 వినతులు



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 16**



ప్రజా సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. గురువారం గుంటూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 75 వినుతులు వచ్చాయి. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారికి సమస్యను వెంటనే పరిష్కరించాలని లేదా అందుకు సరైన కారణాన్ని అర్జీ దారులకు తెలపాలని ఆయన సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా సూచించారు.



# ఎమ్మెల్యే ఇంటూరిని సత్కరించిన ముస్లిం నేతలు



**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

పట్టణంలోని చుట్టుగుంట రోడ్డులోని షాదీఖానాకు నూతన కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ పదవీకాలం 3 సంవత్సరాలు ఉంటుంది. కమిటీ ప్రెసిడెంట్ గా షేక్ సలాం (పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి), వైస్ ప్రెసిడెంట్ గా షేక్ మహబూబ్ బాషా (షేక్ మున్నా నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు), కోశాధికారిగా షేక్ మహబూబ్ బాషా (షేక్ రూబీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి), జాయింట్ సెక్రటరీగా సయ్యద్ సాబిహా, సభ్యురాలిగా పఠాన్ తహరున్నీసాను నియమించారు. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులు గురువారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. తమను కమిటీలో సభ్యులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎమ్మెల్యే ని సత్కరించారు. ముస్లింల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాలను ఎమ్మెల్యే వారికి వివరిస్తూ... షాదీఖానా అభివృద్ధి, నిర్వహణ బాధ్యతను చక్కగా నిర్వర్తించాలని వారికి సూచించారు. ముస్లిం నేతలు షేక్ ఫిరోజ్, కుద్దూస్, ఖాదర్, ముతహర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన పట్టణ ఎస్ఐ




**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

పట్టణ ఎస్సైగా బండ్ల భార్గవ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణంలో శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన భార్గవ్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

**కిమ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో 150 మందికి ఉచిత పరీక్షలు**






**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 16:**

ఒంగోలు కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 150 మంది ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో ఛాతీ ఎక్స్‌రే, పాప్ స్మియర్, మామోగ్రామ్ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లుగా గుర్తించిన రోగులను తదుపరి వైద్య పరీక్షలు, మెరుగైన చికిత్స కోసం ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు రామాంజనేయులు, డాక్టర్. సాయితేజ శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలందరూ ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ మేరీ, జనరల్ మేనేజర్ అమర్‌నాథ్, అద్దంకి మార్కెటింగ్ ప్రతినిధి పి. కలేష్‌తో పాటు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 111 మంది పేదలకు రూ.78.28 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు

## -కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తోంది -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అండగా నిలవడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 111 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.78,28,829 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని సీఎంఆర్ఎఫ్ ద్వారా భారీ మొత్తంలో వైద్య సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. ఈ విడతలో కందుకూరు మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు రూ.24,83,106, ఉలవపాడు మండలానికి చెందిన 39 మందికి రూ.34,19,413, వలేటివారిపాలెం మండలానికి చెందిన 42 మందికి రూ.20,72,998 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఇప్పటి వరకు కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా 1,632 మంది పేదలకు మొత్తం రూ.12.52 కోట్ల సీఎంఆర్ఎఫ్ సహాయం అందించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక





భారం లేకుండా వైద్య సేవలు పొందాలని, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో టీడీపీ కార్యాలయం సందడిగా మారింది. గతంలో ఎన్నడూ లేనంతగా నియోజకవర్గంలో వైద్య సహాయాలు అందుతున్నాయని, ఈ విషయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని జీవితాంతం మరిచిపోమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకటరమణయ్య, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు షేక్ రూబీ, నాయకులు రాయపాటి శ్రీను, షేక్ సలాం, షేక్ మున్నా, చిత్తారు మల్లికార్జున, తన్నీరు కొండలరావు, మాదాల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులకు ప్రతిష్టాత్మక షైనింగ్ స్టార్స్- 2026 అవార్డులు



**కందుకూరు పెన్ పవర్, జూలై 16:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన "షైనింగ్ స్టార్స్-2026" అవార్డులలో కందుకూరు పట్టణానికి చెందిన బి.ఆర్. ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు అని చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. ఈ అవార్డులకు పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికై ఘనత సాధించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన ఈ నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 20,000 (ఇరవై వేల రూపాయలు) నగదు బహుమతి తో పాటు ప్రభుత్వ అధికారిక ప్రశంసా పత్రాన్ని అందజేయనున్నారు. ఈ అద్భుత విజయ సాధించిన విద్యార్థులను బి.ఆర్. ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి. బాలభాస్కరరావు, బి. నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు తమ సంస్థ అందిస్తున్న నాణ్యమైన విద్య, అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ శిక్షణే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ అవార్డులకు ఎంపికై పాఠశాల కీర్తిని, కందుకూరు ప్రాంత గౌరవాన్ని పెంచిన విద్యార్థులకు, వారికి సహకరించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని విజేతలకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

# 18 న మధుర గాయని జానకమ్మకు నృత్య నీరాజనం

**కల్చరల్ రిపోర్టర్,**
**పెన్ పవర్ ఒంగోలు జూలై 16**

ఈనెల 18న శనివారం సాయంత్రం స్థానిక ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూం ఆవరణలో చందూ డ్యాన్స్ అకాడమీ చిన్నారులతో భారతీయ సంగీత ఆకాశంలో ధృవతారగా వెలుగొందిన మధుర గాయని, గానకోకిల జానకమ్మకు నృత్య నీరాజనం సమర్పిస్తున్నామని చందూ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు త్రోవగుంట చందూ ఒక ప్రకటనలో తెలిపారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత ఎస్. జానకి అకాల మరణానికి చింతిస్తూ చేస్తున్న బృహత్తరమైన ఈ కార్యక్రమం కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయాధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు, కోవెలకుంట్ల బాలకోటయ్యల పర్యవేక్షణలో జరుగుతుందని పేర్కొన్నారు. మధుర గాయని ఆత్మకు శాంతి చేకూర్చాలని చేస్తున్న ఈ కార్యక్రమానికి




నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ,నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా నాగభైరవ ఆదినారాయణ, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి,'తెలికా'ఉద్యమ ప్రచారకురాలు మారేపల్లి సూర్య కుమారి శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, నాగినేని నరసింహారావు మెమోరియల్ సంస్థ అధ్యక్షులు మిడసల మల్లిఖార్జున రావు,ప్రముఖ కవి యు.వి.రత్నం, గుంటూరు సత్యనారాయణ, పరాంకుశం కృష్ణవేణి, బీరం అరుణ, ఓరుగంటి ప్రసాద్, ధేనువకొండ సుబ్బారావు తదితరులు పాల్గొని ఆమె గురించి మాట్లాడతారని తెలిపారు. కనుక జానకమ్మ అభిమానులు, సంగీత ప్రియులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు నివాళులు అర్పించాలని వారు కోరారు.

# షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డుకు ఎంపికైన కొమరోలు ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు, ఉపాధ్యాయులు.**







**కొమరోలు పెన్ పవర్ జూలై 16.**

కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులకు ఎంపిక అయ్యారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులకు ఎంపిక చేసి ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ కు చెందిన ఓ. రక్షిత బాయి, షేక్ మునాఫ్ షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులకు ఎంపికయ్యారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో గురువారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులకు ఎంపికైన రక్షిత భాయి, షేక్ మునాఫ్( షేర్) లను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎస్ ఎం, సుభాని తదితరులు అభినందించారు. తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులకు ఎంపిక రావడం పాఠశాలకు గర్వకారణమని అంటూ విద్యార్థుల కు మంచి శిక్షణ ఇచ్చి మెలకువలతో తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన విద్యార్థుల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ సుభాని అభినందించారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన ఆర్యవైశ్య నేతలు





**కందుకూరు పెన్ పవర్, జూలై 16**

పట్టణంలోని వాసవీనగర్ కాలనీ కమిటీ ఎన్నికలు ఇటీవల జరిగాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్తూరు వెంకట సుధాకర్ వాసవి నగర్ కమిటీ ప్రెసిడెంటుగా ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా సుధాకర్ సహా పలువురు ఆర్యవైశ్య నేతలు స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ని సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు, వాసవీ నగర్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విభేదాలను పక్కనపెట్టి, అందరినీ కలుపుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ నగర్ కమిటీ సెక్రటరీ కొత్త శ్రీనివాసులు, ట్రెజరర్ గోనుగుంట సత్యనారాయణ, ఆర్యవైశ్య నేతలు మద్దాలి సింగయ్య, కొత్తూరి శ్రీనివాసులు, చీదెళ్ల సోమశేఖర్, నూకల సుబ్బారావు, వలేటి వెంకటేశ్వరరావు, కాళహస్తి మణి, కొత్త మాధవ, కొణిజేటి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఫ్లెక్సీల తొలగింపు

**కమీషనర్ ఈ వి రమణ బాబు**

**గిద్దలూరు పురపాలక సంఘం**



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 16**

గిద్దలూరు పట్టణ పరిధిలో పురపాలక సంఘం అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన అనధికార ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఇతర ప్రచార సామగ్రిపై గురువారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, వాటిని తొలగించడం జరిగినది. ఈ సందర్భంగా గిద్దలూరు పురపాలక సంఘం కమిషనర్ మాట్లాడుతూ, పట్టణ పరిధిలో పురపాలక సంఘం ముందస్తు అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు లేదా ఇతర ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. ప్రజల భద్రత, పట్టణ సౌందర్యం , పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని అనధికార ప్రకటనల ఏర్పాటును పురపాలక సంఘం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించదన్నారు. అందువల్ల, ఇకపై ఎవరైనా వ్యక్తులు, సంస్థలు, సంఘాలు లేదా రాజకీయ పార్టీలు పురపాలక సంఘం అనుమతి లేకుండా అనధికార ఫ్లెక్సీలు లేదా బ్యానర్లు ఏర్పాటు చేసినట్లయితే, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీస్ చట్టం, 1965, అమలులో ఉన్న ఇతర సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే, వాటి తొలగింపు ఖర్చును సంబంధిత నిర్వాహకుల నుండే వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు, వ్యాపార సంస్థలు, సంఘాలు , రాజకీయ పార్టీలు ప్రకటనలు లేదా ప్రచార సామగ్రి ఏర్పాటు చేయుటకు ముందు తప్పనిసరిగా గిద్దలూరు పురపాలక సంఘం నుండి అనుమతి పొందవలసిందిగా కోరారు. పట్టణ సౌందర్యాన్ని పరిరక్షించేందుకు , మున్సిపల్ నిబంధనలను పాటించేందుకు అందరూ సహకరించవలసిందిగా కమీషనర్ రమణ బాబు కోరారు.

# ఘడియపుడిలో 'ఆపరేషన్ వజ్రప్రహార్'






**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 16**

మాదక ద్రవ్యాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఒంగోలు రూరల్ సీఐ శేషగిరి రావు, ఒంగోలు సబ్ డివిజన్ ఎస్సై లు వెంకటసూర్య, మహేంద్ర, అజయ్ బాబు, బ్రహ్మానాయుడు, భాగ్యరాజు, సుధాకర్ 45 పోలీస్ సిబ్బంది మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఘడియపుడి కాలనీలో, పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం 'ఆపరేషన్ వజ్రా ప్రహార్'లో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తనిఖీలలో భాగంగా అనుమానిత వ్యక్తులు, నిషేధిత వస్తువులు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇళ్లు, దుకాణాలు, పాత ముద్దాయిల నివాసాల్లో సోదాలు, వాహనాలు తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఒంగోలు రూరల్ సీఐ ఎం. శేషగిరిరావు మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు ప్రజలు, యువత పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసైతే వ్యక్తిగత జీవితం, కుటుంబం, ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మత్తు పదార్థాల విక్రయం, రవాణా, వినియోగానికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్స్, సందేశాల ద్వారా ఓటీపీలు, బ్యాంకు వివరాలు సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఆధార్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. అదే విధంగా మహిళా చట్టాలపై, కొత్త చట్టాలు, శిక్షలుపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ గారు హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులు లేదా డైల్112 లేదా పోలీస్ వాట్సప్ నెంబర్ 9121102266 తెలియజేయాలని ప్రజలను కోరారు.

## నూతన జిల్లాల ఉద్యోగుల విభజన వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు**





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 16**

రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఉమ్మడి జిల్లాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుత, నూతన జిల్లాల మధ్య ఉద్యోగుల విభజనకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై సిబ్బంది వ్యవహారాల స్పెషల్ సి.ఎస్. షంషేర్ సింగ్ రావత్, రీ సర్వే అనంతరం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పై సీసీఎల్ఏ జయలక్ష్మి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి డిఆర్ఓ పి.వి. రమణతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఉద్యోగుల విభజనకు పాటించాల్సిన నిబంధనల గురించి రావత్ వివరించారు. అనంతరం డిఆర్ఓ, కలెక్టరేట్ పరిపాలన విభాగ అధికారులతో కలెక్టర్ చర్చించారు. రాష్ట్రపతి ఉత్తర్వులను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, ఆ మేరకు ఉద్యోగుల కేటాయింపు, సీనియారిటీ జాబితాను లోప రహితముగా రూపొందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. కాగా, రీసర్వే అనంతరం లక్ష్యం మేరకు లోప రహితంగా పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కూడా కలెక్టర్ వివరించారు.

## కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు





**గిద్దలూరు పెన్ పవర్ జులై 16**

చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానాన్ని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు గురువారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం,ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి సుభిక్షం నెలకొనాలని అన్నా రాంబాబు స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థాన అర్చకులు వేదాశీర్వచనం అందజేసి,స్వామివారి తీర్థప్రసాదాలను అన్నా రాంబాబు ఆయన ధర్మపత్ని దుర్గాకుమారి లకు అందించి ఆశీర్వదించారు అనంతరం అరుణాచలేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తమిళనాడు రాష్ట్రంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం తిరువణ్ణామలై శ్రీఅరుణాచలేశ్వర స్వామి దేవాలయాన్ని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తన ధర్మపత్ని దుర్గాకుమారితో కలిసి గురువారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అభిషేక సేవల్లో పాల్గొని దైవ ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య వేదాశీర్వచనం అందించి,స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి దంపతులను సత్కరించారు.

## పంచాయతీ కార్యదర్శి పై దాడి


### గిద్దలూరు రూరల్ సీఐ కి వినతిపత్రం

**గిద్దలూరు పెన్ పవర్ జులై 16**

దద్దవాడ పంచాయతీ కార్యదర్శి రమణయ్య పై దాడి జరగడాన్ని నిరసిస్తూ యాదవ సంఘం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్యని కలిసి పంచాయతీ కార్యదర్శి రమణయ్య పై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని యాదవ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈనెల 14వ తేదీన కొమరోలు మండలం దద్దవాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తనపై స్థానిక ఐదు మంది టీడీపీ నాయకులు బిల్లులు చెల్లించే విషయంలో దాడికి పాల్పడినట్లు కార్యదర్శి రమణయ్య వాపోయాడు. బిల్లులు చెల్లించే విషయంలో ఈనెల 16వ తేదీన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడతారని చెప్పిన తనను కులం పేరుతో దూషించి దాడి చేశారని తీరా ఎమ్మెల్యేకి చెప్తారని చెబితే దిక్కున చోట చెప్పుకోమని నిర్లక్ష్యంగా మాట్లాడి దాడి చేసినట్లు రమణయ్య తెలిపాడు. ఇప్పటికే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అధికారులు కేసు నమోదు చేయలేదని వెంటనే దాడి చేసిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు బొర్రా శ్రీనివాస యాదవ్ డిమాండ్ చేశారు.



## రాష్ట్ర ప్రభుత్వ షైనింగ్ స్టార్ అవార్డులకు స్పందన విద్యాసంస్థల నుండి ఎంపికైన ఐదుగురు విద్యార్థులు ఉపాధ్యాయుల అభినందిస్తూ స్పందన విద్యాసంస్థల్లో వేడుకలు




**గిద్దలూరు పెన్ పవర్ ,జూలై-16**

రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందించే ప్రతిష్ఠాత్మక 'షైనింగ్ స్టార్ అవార్డులకు' రాచర్ల మండలంలోని స్పందన విద్యాసంస్థల ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. స్పందన విద్యాసంస్థల విద్యార్థులైన కె.రెహానా, వి.నాగసురేంద్ర, పి.దివ్య, ఓ.అక్షయ్, పి.వి.శణ్ముఖ్ రెడ్డి లు షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికై గర్వకారణంగా నిలిచారు రాచర్ల మండలంలో మొత్తం 7 షైనింగ్ స్టార్ అవార్డులు ప్రకటించగా, అందులో ఏకంగా 5 అవార్డులు స్పందన విద్యాసంస్థల విద్యార్థులకే దక్కడం పాఠశాలకు మరో అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చింది. ఈ సందర్భంగా స్పందన విద్యాసంస్థల యాజమాన్యం, ఈ విజయానికి కృషి చేసిన పదవ తరగతి ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి అంకితభావాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "లివిద్యార్థుల విజయం వెనుక వారి కృషితో పాటు ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలక పాత్ర పోషించాయి అని పేర్కొన్నారు. షైనింగ్ స్టార్ అవార్డు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు త్వరలో మార్కాపురం జిల్లా కలెక్టర్ , విద్యాశాఖాధికారుల చేతులమీదుగా మెమెంటో, సర్టిఫికేట్ రూ.20,000/- నగదు అందుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని, షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# భూసార పరీక్షల ఆధారంగానే ఎరువుల వాడకం

### మితంగా వాడితేనే అధిక దిగుబడులు.. లేదంటే నేలకు నష్టం: వ్యవసాయ అధికారులు.





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 16:**


రైతులు భూసార పరీక్షల ఆధారంగానే పంటలకు ఎరువులు వాడాలని, తద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు భూసారం దెబ్బతినకుండా ఉంటుందని ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ - ప్రకాశం జిల్లా) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. రత్నమంజుల సూచించారు. కొరిశపాడు మండలం, రావినూతల గ్రామంలో గురువారం ఆత్మ, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రైతుల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరువుల విచక్షణారహిత వాడకం, నానో ఎరువులు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అధికారులు పలు సూచనలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రత్నమంజుల మాట్లాడుతూ.. భూమిని కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. ఆత్మ డీపీడీ ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ.. పచ్చిరొట్ట పైర్లు, పీఎండీఎస్ కిట్ల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.

**జీవన ఎరువుల వినియోగం ఎంతో మేలు..**

దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ.. మినుము, కంది, మిరప పంటలను ఆశించే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలతో పాటు, వాటిలో ఉన్న రకాలను వివరించారు. నేలలో పరిమితికి మించి భాస్వరం నిల్వలు ఉన్నందున, దానిని కరిగించి మొక్కకు అందించేందుకు ఫాస్ఫో సాల్యుబుల్ బ్యాక్టీరియా అనే జీవన ఎరువును పశువుల ఎరువులో కలిపి వాడుకోవాలని సూచించారు.

**యాప్ ద్వారానే ఎరువుల పంపిణీ..:** అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి. ఎఫ్రాయిమ్ మాట్లాడుతూ.. పంటలకు అవసరమైన మేరకే ఎరువులు వాడాలని, పరిమితికి మించి వాడితే దిగుబడులు తగ్గుతాయని హెచ్చరించారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు అవసరమైన యూరియా, డీఏపీలను 'ఏపీఏఐఎంఎస్' యాప్ ద్వారా సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. ఆత్మ అధికారి కోట రామిరెడ్డి మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా అమలు చేస్తున్న ప్రదర్శన క్షేత్రాలు, రైతు శిక్షణా కార్యక్రమాలు, విజ్ఞాన యాత్రల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొరిశపాడు మండల వ్యవసాయ అధికారి ఎస్. రామమోహన్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పూనాటి వెంకటరావు, రైతు సేవ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అర్ధవీడు యూనిట్ విశ్రాంత ఉద్యోగసంఘ ఎన్నికలకు నోటిఫికేషన్



**గిద్దలూరు పెన్ పవర్ జులై16**

అర్ధవీడు యూనిట్ విశ్రాంత ఉద్యోగ సంఘ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసిన జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి ..కాల పరిమితి మించిన అర్ధవీడు విశ్రాంత ఉద్యోగ సంఘం ఎన్నికలకు నిన్న జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ రెడ్డి నోటిఫికేషన్ జారీ చేశారు. ఎన్నికలు ఈ నెల 23.న అర్ధవీడులోజరుగును ఎన్నికల అధికారిగా జిల్లాప్రధాన కార్యదర్శి బి.పి. రామి రెడ్డి తిరుపతయ్య(బేస్తవారిపేట) ని నియమించారు.

## వాకారత్తమ్మ దశదిన వేడుకల్లో కదిరి బ్రదర్స్

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 16**

మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో పుట్టిపెరిగి వెంగనగుంట గ్రామానికి చెంది హైదరాబాద్ లో స్థిరపడిన వాకారత్తమ్మ దశదినఖర్మ వేడుకల్లో గురువారం కదిరిబాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రెటరీడకరస్పాండెంట్ కదిరిపార్థసారథి పలువురు అభిమానులు కుటుంబసభ్యులు పాల్గొని రత్తమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు.ఈకార్యక్రమంలో కె.వి.ప్రకాశరావు, కదిరిపార్థసారథి, వాకాసత్యనారాయణ, కదిరికృష్ణ,పలువురు కుటుంబసభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



# నేడే శ్రీ వాసవి అమ్మవారి ఆషాడ సారె మహోత్సవం

### - చీమకుర్తి శ్రీ హరి హర క్షేత్రంలో ఘనంగా ఏర్పాట్లు

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్**
**ఒంగోలు జూలై 16**



శ్రీ హరిహర క్షేత్రం లో ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కి సారే మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు శిద్దా లక్ష్మి పద్మావతి,శిద్దా కుటుంబ సభ్యులు ఒక ప్రకటన లో తెలియ చేసారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ హరి హర క్షేత్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆషాడమాసము పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి" శాకంబరీ అలంకరణ, గోరింటాకు పండుగ, సారే మహోత్సవం జరుగునని ఆలయ ధర్మ కర్తలు లక్ష్మి పద్మావతి,శిద్దా కుటుంబ సభ్యులు తెలిపారు. యావన్మంది. మహిళా భక్తులు, ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యూత్ సభ్యులు,వాసవి మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని భక్తులను కోరుతున్నాట్లు ధర్మ కర్తలు తెలిపారు.అమ్మవారి శాకాంబరి అలంకరణ కొరకు కూరగాయలు ఆకుకూరలు, పండ్లు,గోరింటాకు,మల్లె పూలు, సమర్పించే భక్తులు శుక్రవారం ఉదయం 6 గంటలకు దేవస్థానం అర్చకులు శ్రీ హరి వెంకట కుమార చార్యులకు అందించాలని భక్తులకు సూచించారు.

# చీమకుర్తిలో బైక్ దొంగలు అరెస్ట్

**- రూ. 15 లక్షలు విలువైన 15 బైకులు స్వాధీనం**

**- సీఐ దాసరి గురుప్రసాద్**



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 16**

చీమకుర్తి మండలం పి.నాయుడుపాలేనికి చెందిన ఇంకొల్లు పోలి రెడ్డి కి చెందిన బైక్ ఈనెల 11న చోరీకి గురైంది. సీఐ దాసరి గురుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో బైకు దొంగలను మంచికలపాడు గ్రామ క్రాస్ రోడ్డు వద్ద గుర్తించి గురువారం అరెస్ట్ చేసి రూ.15లక్షల విలువైన 15 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ దాసరి దుర్గాప్రసాద్ తెలిపారు. నిందితులు మద్దిపాడు మండలం కొలచనకోటకు చెందిన దేవరకొండ దినేశ్ కుమార్ (23), బల్లికురవ మండలం కొప్పెరపాడుకు చెందిన శరత్ బాబు(20), మరో బాలుడిగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు.

# 18న ప్రత్యేక లోక్ అదాలత్

**- సీనియర్ సివిల్ న్యాయమూర్తి సిహెచ్ వి. రామకృష్ణ**




క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 16

న్యాయస్థానాలలో పెండింగ్లో ఉన్న చెక్ బౌన్స్ కేసులు, అప్పీల్ స్థాయిలో ఉన్న చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించుకోవడానికి ఈనెల జూలై 18వ తేదీ శనివారం స్పెషల్ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో నిర్వహిస్తున్నట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సిహెచ్ వి. రామకృష్ణ అన్నారు. గురువారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ఆవరణలో గల బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో న్యాయమూర్తి పాల్గొని మాట్లాడుతూ 18వ తేదీ నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించే విధంగా న్యాయవాదులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రమేష్ బాబు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# పొదిలి ఎంఈఓను కలసిన గునుపూడి



**పొదిలి, పెన్ పవర్, జూలై 16**

మండల విద్యాశాఖ అధికారి బాదం వెంకటేశ్వర రెడ్డిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ కలిశారు. వెంకటేశ్వర రెడ్డి మండల విద్యాశాఖ అధికారిగా ఇటీవలనే ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని గురువారం నాడు భాస్కర్ ఎంఈఓ ను కలసి, శాలువా, పూలమాలతో సత్కరించి, తన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ తో పాటు మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష కూడా పాల్గొన్నారు.

# మానవతావాది మండవ మురళీకృష్ణ పుట్టినరోజు

## - పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు








**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 16**

సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి దివ్యాంగులకు, అనాధలకు అభాగ్యులకు, నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల ఉన్నత విద్య కోసం, అన్నార్తుల కు అండగా గొప్ప మానవతావాది గా కీర్తించబడుతున్న మండవ మురళీకృష్ణ పుట్టినరోజు పేదలకు పండుగ రోజు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకులు సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఒంగోలు నగరంలో ఆయన శ్రేయోభిలాషులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో...**

శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో మండవ మురళీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా శివం శరణాలయంలో కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. శివం సంచార వాహనం ద్వారా అనాధలు, యాచకులు మాతా శిశు వైద్యశాల,రిమ్స్ ప్రభుత్వ వైద్యశాలలోని రోగులు సహాయకులకు అన్నదానం తో పాటు శివం నిత్య అన్నదాన శరణాలయం లో పేదలకు నూతన వస్త్రాలతో పాటు మధ్యాహ్నం పౌష్టికాహారాన్ని అందించి స్వీట్లు పండ్లు కాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండవ సుబ్బారావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు,మోటుపల్లి వెంకటేశ్వర్లు ( చౌదరి), చెరుకూరి ఆదిలక్ష్మి, సరస్వతీ, నల్లమోతు రమణి, షేక్ మహబూబ్ బాషా ( బాబు), ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్లూరి మోహన్ రావు, జనసేన శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, మేడిశెట్టి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

**సూర్య శ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు...**

సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ జన్మదిన సందర్భంగా ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో ఒంగోలులోని ప్రభుత్వ మాతా శిశు వైద్యశాలలో తల్లి పిల్లలకు బేబీ కిడ్స్ తో పాటు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ మండవ మురళీకృష్ణ పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజులు చెల్లించి, వైద్యం ఆర్థిక భారంగా మారిన పీడితుల కు వైద్యం అందించి, జీవనోపాధికి ఎందరికో ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటారని తెలిపారు. ట్రస్ట్ గౌరవ సలహాదారు మండవ సుబ్బారావు మాట్లాడుతూ సూర్య శ్రీ ట్రస్ట్ స్థాపించి వేలాదిమంది పేదలకు అనాధలకు ఆసరాగా నిలవడమే కాకుండా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పేద విద్యార్థులకు ఫీజులు ఏ ఆధారం లేని పేదలకు జీవనోపాధికి ఆర్థిక సహకారం అందిస్తూ వారు చేసిన సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ముందుగా మాత శిశు వైద్యశాలలో మురళి కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ లో దివ్యాంగులకు పౌష్టిక ఆహారంతో భోజనం ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, డాక్టర్ జాయల్ సంధ్య, జనసేన శ్రీనివాసరావు, మేడిశెట్టి సుబ్బారావు, నేరెళ్ల శ్రీనివాసరావు, చిక్కాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డుకు ఎంపికైన ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణమ్మ**






M. SATHVIK

**కొమరోలు పెన్ పవర్ జూలై 15**

కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం హైస్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులు షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులకు ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణమ్మ, ప్రధానోపాధ్యాయులు బంధుగుల వెంకట సుబ్బారెడ్డి ,ప్రిన్సిపాల్ వై.రేవతి, ఎస్ ఎల్ వి సొసైటీ వైస్ చైర్మన్ బంధుగుల వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రతిభ అవార్డులకు ఎంపికైన విద్యార్థులను అందించారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులకు ఎంపిక చేసి వారిని ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగాకొమరోలు లోని ఎస్బిఎన్ఆర్ఎం హైస్కూల్ లో చదువుతూ గత మార్చి లో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరచి, అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన యు వి రామ తులసి, ఎం ఛాయా, ఏ రక్షితశాయి, ఎం సాత్విక్ షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ వై రేవతి తెలిపారు. ఆ సందర్భంగా ఆ పాఠశాలలో బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ వై రేవతి అధ్యక్షత వహించగా, కరస్పాండెంట్ బంధుగుల నారాయణమ్మ, ప్రధానోపాధ్యాయులు బివి సుబ్బారెడ్డి,ఎస్ఎల్వీ సొసైటీ వైస్ చైర్మన్ బంధుగుల వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కరస్పాండెంట్ నారాయణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రోత్సహించేందుకు చేపట్టిన షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులకు తమ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం అద్భుత విజయమని, మా పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డుకు ఎంపికై మరో అరుదైన ఘనతను సొంతం చేసుకొని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టారని పేర్కొన్నారు. షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డుకి ఎంపికైన నలుగురు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, విద్యార్థులకు మార్గదర్శకం వహించి వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను కరస్పాండ్ నారాయణమ్మ, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి,ప్రిన్సిపాల్ రేవతి, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, పలు ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాల యాజమాన్యం స్వీయ పర్యవేక్షణ, ప్రోత్సాహం, ఉపాధ్యాయులు అందించిన మెలుకువలు వారి ప్రోత్సాహం వల్లనే తాము ప్రతిభ అవార్డులకు ఎంపికయ్యామని అంటూ పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు ప్రతిభ అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆక్వా రాయితీని ఎత్తేసిన జగన్‌కు నీతులు చెప్పే హక్కు లేదు

**మాజీ సీ.ఎం పై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి ధ్వజం**

**అమరావతి/?అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 16:**

ఆక్వా రైతుల విద్యుత్ రాయితీ (సబ్సిడీ) విధానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. ఇప్పుడు ఆక్వా రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ విమర్శించారు. గురువారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన జగన్ వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**ప్రాంతాల వారీగా విడదీసి మోసం..**

వైసిపి ప్రభుత్వ హయాంలోనే ఆక్వా సాగు ప్రాంతాన్ని ఆక్వా, నాన్-ఆక్వా ప్రాంతాలుగా విభజించి వేలాది మంది రైతులను విద్యుత్ రాయితీకి జగన్ ప్రభుత్వం దూరం చేసిందని మంత్రి పేర్కొన్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన ఆ విధానంతోనే ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ తప్పుడు విధానాన్ని సరిదిద్దుతూ, అర్హులైన ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**యూనిట్ రూ.1.50 కే విద్యుత్..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల వివరాల నమోదు ప్రక్రియను ప్రారంభించి, అర్హులైన ప్రతి రైతన్నకు కేవలం రూ.1.50 కే యూనిట్ విద్యుత్ అందించేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, వ్యవసాయ రైతులతో పాటు ఆక్వా రైతులు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, నాయీ బ్రాహ్మణులకు కూడా విద్యుత్ రాయితీలు అందిస్తున్నామని వివరించారు. వివిధ వర్గాల జీవనోపాధికి అండగా నిలిచేలా ఈ సదుపాయాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

**రాజకీయ స్వలాభం కోసమే పర్యటనలు..**

గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ రంగంతో పాటు ఆక్వా రంగం, ఇతర కీలక వ్యవస్థలన్నింటినీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం నాశనం చేసిందని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం



చేస్తూ జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఆయన చేపడుతున్న యాత్రలు, పర్యటనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా కేవలం రాజకీయ స్వలాభం కోసమేనని ధ్వజమెత్తారు. ప్రజలు వాస్తవాలన్నీ గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే ఏకైక లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# ఖబర్దార్ కుర్రా శ్రీనివాస్ యాదవ్

*వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి*

*రాజకీయ లబ్ధికోసం కులాల మధ్య చిచ్చు పెట్టొద్దు*

*గ్రామ సచివాలయంలో జరిగిన సంఘటనకు ఎమ్మెల్యేకు ఏమి సంబంధం*

*కుర్రా శ్రీనివాస్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన గిద్దలూరు యాదవ సంఘం నాయకులు*




**గిద్దలూరు పెన్ పవర్ జులై 16**

గిద్దలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తుముల నాయకత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పించారు. కొమరోలు మండలం, దద్దవాడ పంచాయతీ సచివాలయంలో జరిగిన వాస్తవాలను తెలుసుకోకుండా కుర్రా శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తి ప్రెస్ మీట్ లో అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదని గిద్దలూరు నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఒక అధికారికి, వ్యక్తులకు జరిగిన సంఘటనను కులాల మధ్య జరిగిన గొడవగా చిత్రికరించటం సరైన పద్ధతి కాదని, అదే విధంగా గిద్దలూరు నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గానికీ తెలుగుదేశం ప్రభుత్వంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డీ నాయకత్వంలో సముచిత స్థానం కల్పించటం జరిగిందని, మార్కెట్ యార్డ్ చైర్మన్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీలో అనేక కీలక పదవుల్లో యాదవులను నియమించిన నాయకులు ముత్తుముల అశోక్ రెడ్డీ అని గుర్తు చేశారు.. గిద్దలూరు నియోజకవర్గంలో యాదవులు ఏ పదవుల్లో ఉన్నారో కూడా తెలియని కుర్రా శ్రీనివాస్ రాజకీయ లబ్ధికోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయటం సరికాదని, గిద్దలూరు నియోజకవర్గంలోని మెజార్టీ యాదవులంతా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నామని అశోక్ రెడ్డీ నాయకత్వంలో సముచిత స్థానాల్లో కొనసాగుతున్నామనిప్రశాంతంగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గంలో కులాల మధ్య చిచ్చు పెట్టొద్దని, యాదవ సంఘం ముసుగు తీస్తే కుర్రా శ్రీనివాస్ అసలు రంగు బయట పడుతుందన్నారు. కుర్రా శ్రీనివాస్ చెబితే గిద్దలూరు నియోజకవర్గంలో ఒక్క యాదవుడు కూడా పలికే పరిస్థితుల్లో లేరని, అలాంటిది అయన 2029 ఎన్నికలను ప్రభావితం చేస్తానని చెప్పటం హాస్యాస్పదమన్నారు.గిద్దలూరు నియోజకవర్గంలో యాదవులకు అన్యాయం జరిగేతే ఇక్కడ యాదవులు అండగా ఉంటారని, ఇతర ప్రాంతాల నుండి ఇక్కడకు రావాల్సిన పని లేదని కుర్రా శ్రీనివాస్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకులు గుంటక కొండయ్య యాదవ్, కొమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్, ఓ. వెంకటయ్య యాదవ్, బిల్లా రమేష్ యాదవ్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ చెన్నబోయిన రామకృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ భోదనబోయినన గోపాలకృష్ణ యాదవ్, పాముల వెంకటరమణ యాదవ్, మాజీ కౌన్సిలర్ దేమా శ్రీరాములు యాదవ్, మాజీ నియోజకవర్గ టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు బొర్రా రాఘవేంద్ర యాదవ్, కటారు రాజు యాదవ్, రాజశేఖర్ యాదవ్, బొంతా లక్ష్మిదేవి, మల్లీశ్వరి తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సజ్జల పిచ్చిరెడ్డి దారుణ హత్య..

## వివాహేతర సంబంధం రెండు కుటుంబాల జీవితాల్లో విషాదం

### పాతమాగులూరు ఘటన సమాజానికి గట్టి హెచ్చరిక







**సంతమాగులూరు, పెన్ పవర్, జూలై 16**

సంతమాగులూరు మండలం పాతమాగులూరు గ్రామంలో చోటుచేసుకున్న సజ్జల పిచ్చిరెడ్డి(42) దారుణ హత్య ఘటన మరోసారి వివాహేతర సంబంధాల దుష్పరిణామాలపై చర్చకు దారితీసింది. కుటుంబ బంధాలను, సామాజిక విలువలను దెబ్బతీసే ఇటువంటి సంబంధాలు చివరకు రెండు కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టేస్తున్నాయని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ఒకవైపు ప్రాణ నష్టం, మరోవైపు జైలు జీవితం, పిల్లల భవిష్యత్తుపై అనిశ్చితి, కుటుంబాల ఆర్థిక పతనం వంటి పరిణామాలు ఇలాంటి ఘటనల వెనుక కనిపిస్తున్నాయి. అందిన సమాచారం మేరకు పాతమాగులూరు గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వరమ్మ భర్త ఐదేళ్ల క్రితం మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన సజ్జల పిచ్చిరెడ్డితో ఆమెకు సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో వెంకటేశ్వరమ్మ ఇంటికి వచ్చిన పిచ్చిరెడ్డి అక్కడ ఉండగా, చెన్నై నుంచి ఆకస్మికంగా ఇంటికి చేరుకున్న వెంకటేశ్వరమ్మ కుమారుడు విష్ణువర్ధన్ వారిద్దరినీ కలిసి చూసి ఆవేశానికి గురైనట్లు తెలుస్తోంది. అనంతరం జరిగిన ఘర్షణలో పిచ్చిరెడ్డి తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు సమాచారం. ఘటన అనంతరం వెంకటేశ్వరమ్మ, విష్ణువర్ధన్ అద్దంకి పోలీసులకు లొంగిపోయినట్లు తెలిసింది.

**ఒక ప్రాణం పోయింది.. మరికొన్ని జీవితాలు చీకట్లోకి**

ఈ ఘటనలో మృతి చెందిన పిచ్చిరెడ్డి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు తమ కుటుంబ పెద్దను కోల్పోయారు. మరోవైపు విష్ణువర్ధన్ భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడగా, వెంకటేశ్వరమ్మ కుటుంబం కూడా సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఒక క్షణిక ఆవేశం, ఒక అనైతిక బంధం కారణంగా రెండు కుటుంబాలు తీవ్ర మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది.

**ఘటనాస్థలాన్ని సందర్శించిన దర్శి డీఎస్పీ**

పాతమాగులూరులో హత్య జరిగిన విషయం తెలుసుకున్న సంతమాగులూరు సీఐ పి. శేషగిరిరావు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు సెలవులో ఉండటంతో బల్లికురవ ఎస్సై నాగరాజు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అనంతరం దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించడంతో పాటు హత్యకు దారితీసిన కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏఎస్ఐ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది, వేలిముద్రల నిపుణులు, ఆర్ఎఫ్ఎస్ఎల్ ప్రత్యేక నిపుణురాలు డాక్టర్ ప్రియాంక బృందం ఆధారాలను సేకరించారు. మృతుడి భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవపంచనామా నిర్వహించి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ శేషగిరిరావు తెలిపారు.

**వివాహేతర సంబంధాలు.. చివరికి విషాదాలకే దారి**

పాతమాగులూరు ఘటన ఒక గ్రామానికి మాత్రమే పరిమితం కాని సామాజిక సమస్యను మరోసారి బయటపెట్టింది. వివాహేతర సంబంధాలు క్షణిక ఆనందాన్ని ఇవ్వవచ్చేమో గానీ, వాటి పరిణామాలు కుటుంబాల పతనానికి, పిల్లల భవిష్యత్తు నాశనానికి, కొన్నిసార్లు ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయి. ఒక వ్యక్తి ప్రాణం కోల్పోగా, మరో కుటుంబం జైలు జీవితం ఎదుర్కొంటోంది. దీంతో రెండు కుటుంబాలు సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, సమస్యలను సంభాషణ ద్వారా పరిష్కరించుకునే సంస్కృతి పెరిగితేనే ఇలాంటి విషాద ఘటనలు తగ్గే అవకాశం ఉందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# బి సి బాలుర హాస్టల్ ఇంచార్జి భాద్యతలు నుండి వార్డెన్ తొలగింపు

**విచారణ జరిపిన జిల్లా బిసి సంక్షేమాధికారి నిర్మలా జ్యోతి**

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 16**

గిద్దలూరు పట్టణంలోని బిసి బాలుర హాస్టల్ లో గతంలో పనిచేసిన వార్డెన్ జూబ్లీ బెస్తవారిపేట కు బదిలీ కావటంతో యడవల్లి బిసి బాలుర హాస్టల్ వార్డెన్ కొండయ్య ను గిద్దలూరు బిసి బాలుర హాస్టల్ కు ఇన్చార్జిగా నియమించారు. గత కొంతకాలంగా వార్డెన్ కొండయ్య కు యడవల్లి రెగ్యులర్ గాఉండగా కోమరోలు ఇన్చార్జిగా ఉండగానే గిద్దలూరు కూడా ఇంచార్జి గా ని యమించారు .దాంతో కొండయ్యకు మూడు హాస్టళ్లు ఇన్చార్జిగా ఉన్నాయి. ఈనేపథ్యంలో కొండయ్య పై బిసి బాయిస్ హాస్టల్ నిర్వహణపై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి . పలు పత్రికల్లో వార్త కథనాలు వచ్చాయి . పిల్లలు కూడా సంబంధిత అధికారులకు పిర్యాదు చేశారు. దీంతో సహాయ బిసి సంక్షేమాధికారి సోమిలి బాయ్ విచారణ చేసి నివేదిక సమర్పించ్చటం తో జిల్లా బిసి సంక్షేమాధికారి నిర్మలా జ్యోతి కొండయ్య ను గిద్దలూరు బిసి బాయిస్ హాస్టల్ ఇంచార్జి బాధ్యతల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం తో విధులనుండి తప్పించారు ,కొండయ్య యడవల్లి రెగ్యులర్ హాస్టల్ తో పాటు కోమరోలు బిసి బాలుర హాస్టల్ కు ఇంచార్జి గాఉంటారు.

# రాష్ట్రపతి ఉత్తర్వులు-2025 అమలుపై కలెక్టర్ సమీక్ష





**విశాఖపట్నం, పెన్ పవర్, జూలై 16**

రాష్ట్రపతి ఉత్తర్వులు-2025కు అనుగుణంగా జిల్లాలో ఉద్యోగుల కేడర్ కేటాయింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిబంధనల మేరకు, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత జిల్లా కేడర్ నుండి కొత్తగా ఏర్పడిన జిల్లా, అనుబంధ జిల్లా, జోనల్, మల్టీ జోనల్ కేడర్లకు ఉద్యోగుల కేటాయింపును దశలవారీగా చేపట్టాలని సూచించారు. ప్రతి శాఖలోని పోస్టుల కేడర్ బలం, పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను సమగ్రంగా పరిశీలించి జాబితాలను ఖరారు చేయాలన్నారు.

కేడర్ కేటాయింపుల సమయపట్టిక (షెడ్యూల్):

జూలై 16: ముసాయిదా సీనియారిటీ జాబితా ప్రచురణ, ఆప్షన్ ఫారాల జారీ.

జూలై 20: అభ్యంతరాల స్వీకరణకు చివరి తేదీ.

జూలై 22: తుది సీనియారిటీ జాబితా ప్రచురణ, ఆప్షన్ల స్వీకరణ ప్రారంభం.

జూలై 26: ఉద్యోగుల ఆప్షన్ల దాఖలు పూర్తి.

జూలై 28: తుది కేటాయింపు జాబితా ప్రచురణ, ఉత్తర్వుల జారీ.

జూలై 30: కొత్త యూనిట్లలో రోస్టర్ల ప్రారంభం, చేరిక ఉత్తర్వుల జారీ.

ఆగస్టు 5: కొత్త యూనిట్లలో ఉద్యోగుల చేరిక పూర్తి.

**అధికారులకు కీలక ఆదేశాలు:**

సర్వీస్ రిజిస్టర్లు, రికార్డుల ఆధారంగానే ఉద్యోగుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలి. అర్హులైన ఏ ఒక్క ఉద్యోగి సీనియారిటీ జాబితా నుండి మినహాయింపు కాకుండా, ఏ పోస్టూ మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అభ్యంతరాలు, ప్రాధాన్యత కేటగిరీ క్లెయిమ్‌లను నిబంధనల ప్రకారం నిష్పక్షపాతంగా పరిష్కరించాలి. ఈ సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి మరియు అన్ని ప్రభుత్వ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్

**విశాఖపట్నం, పెన్ పవర్, జూలై 16**

ఈ నెల 28, 29 తేదీల్లో జరగనున్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి గిరి ప్రదక్షిణ మహోత్సవానికి జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పకడ్బందీ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు.

**ముఖ్యమైన ట్రాఫిక్ మళ్లింపులు 1 నిబంధనలు:**

**నో వెహికల్ జోన్స్:** జూలై 28న మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు హనుమంతువాక - మద్దిలపాలెం, అలాగే కురుపాం జంక్షన్ - అప్పూఘర్ మార్గాలను 'నో వెహికల్ జోన్'గా ప్రకటించారు.

**భారీ వాహనాల మళ్లింపు:** శ్రీకాకుళం, విజయనగరం వైపు నుంచి వచ్చే భారీ వాహనాలను ఆనందపురం హైవే మీదుగా సబ్బవరం వైపు, నగరంలోకి వచ్చే వాహనాలను అనకాపల్లి, కూర్మన్నపాలెం మీదుగా మళ్లిస్తారు.

**చిన్న వాహనాలు:** కార్లు, బైక్‌లను షీలానగర్, నరవ, అసకపల్లి సర్వీస్ రోడ్ల మీదుగా అనుమతిస్తారు. ఎమర్జెన్సీ కారిడార్: అంబులెన్సులు, అత్యవసర సేవల వాహనాల కోసం ప్రత్యేక రూట్‌ను కేటాయించారు.

**భక్తుల కోసం వసతులు:** 32 కిలోమీటర్ల ప్రదక్షిణ మార్గంలో భక్తుల కొరకు 50 వాటర్ ట్యాంకులు, బయో టాయిలెట్లు, వైద్య శిబిరాలు, మరియు ప్రతి 5 కిలోమీటర్లకు ఒక విశ్రాంతి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కొబ్బరికాయలు కొట్టే తొలి పావంచ వద్ద రద్దీని నివారించేందుకు 50 క్యూలైన్లు, 100 ఐరన్ స్టాండ్లు సిద్ధం చేస్తున్నారు. భద్రత, సమన్వయం కోసం ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు.

**ప్రజలకు విజ్ఞప్తి:** ట్రాఫిక్ మళ్లింపు రూట్ మ్యాప్‌లను మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ఉండే స్థానిక ప్రజలు అత్యవసరమైతే తప్ప వాహనాలతో బయటకు రావద్దని, జూలై 28న విద్యాసంస్థలకు సెలవు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని, ఆ రోజు మద్యం షాపులు మూసివేయబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరించాలి

### - ఎంపీ మాగుంట కు ఏపీజేఈయూ వినతి

### - జర్నలిస్టులకు అండగా ఉంటాం మాగుంట





**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 16**

జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీఈజేయు) ప్రకాశం జిల్లా ప్రతినిధులు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

**వినతి పత్రం లోని వివరాలను ఎంపీ మాగుంట ..:** శ్రీనివాసులు రెడ్డికి యూనియన్ అధ్యక్షుడు అడ్డగబొట్టు సుబ్బారావు వివరిస్తూ యూనియన్ నాయకులు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకెళ్లారు. ముఖ్యంగా గతంలో జర్నలిస్టులకు అందుబాటులో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని నిలిపివేయడంతో వృత్తి నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జిల్లాల మధ్య, రాష్ట్రాల మధ్య వార్తల సేకరణ, ప్రత్యేక కథనాల కోసం తరచూ ప్రయాణాలు చేయాల్సి వస్తోందని, అందువల్ల ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించడం అత్యవసరమని కోరారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, గతంలో అమలులో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని తిరిగి పునరుద్ధరించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంపై తాను అండగా ఉంటానని జర్నలిస్టులకు భరోసా ఇచ్చారు. ఏపీఈజేయూ జిల్లా నూతన కార్యవర్గం

**మాగుంట ను శాలువాతో ఘనంగా సత్కరించారు..:** ఈ కార్యక్రమంలో ఏపీఈజేయూ వ్యవస్థాపకులు, తెలుగు తల్లి ఎడిటర్ మేకపాటి మల్యాద్రి, యూనియన్ ఆంధ్ర కలం ఎడిటర్ ఈర్ల శ్రీనివాసరావు, ప్రకాశం జ్యోతి ఎడిటర్ వెంకట్రావు, సదా మీ కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎం.వి. శ్రీనివాసులు, కలం వీరుడు ఎడిటర్ వి.బి. చెన్నయ్య, కళల దండోరా ఎడిటర్ అంగలకుర్తి ప్రసాద్, అక్షర భారతి ఎడిటర్ ఎం.వి.ఎస్. శాస్త్రి, ఉషా కిరణాలు ఎడిటర్ ఎస్.కే. హుమాయూన్ బాషా, పయనించే కలం రిపోర్టర్ యోనా, జ్యోతి పత్రిక రిపోర్టర్ బి. జ్యోతి, ప్రకాశం న్యూస్ లైన్ ఎడిటర్ ఎస్. ప్రతాప్ రెడ్డి, డి ఛానల్ రిపోర్టర్ అశోక్, సూర్యజ్యోతి వార్త స్టాఫ్ రిపోర్టర్ అల్లూరి శీను, వాణి న్యూస్ ఎడిటర్ జోగి శ్రీనివాసరావు, ఈరోజు స్వరం ఎడిటర్ నాగూర్ వలి, స్వాతికిరణం స్టాఫ్ రిపోర్టర్ బి.ఎస్.ఎస్. సంజీవరాజు, అక్షర ప్రకాశం ఎడిటర్ బైరపనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా ప్రధాన లక్ష్యం

### - విద్యుత్ శాఖ సి.ఎం.డి పుల్లారెడ్డి - అధికారులతో ప్రకాశం సర్కిల్ పనితీరుపై సమగ్ర సమీక్ష



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 16**

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని విద్యుత్ శాఖ ఏపీసిపిడిసిఎల్ సి.ఎం.డి. పి. పుల్లారెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసిపిడిసిఎల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి అధ్యక్షతన గురువారం ప్రకాశం సర్కిల్ పనితీరుపై విజయవాడ కార్పొరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ సరఫరా నాణ్యత, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ వసూళ్లు, లైన్ లాస్ తగ్గింపు, విద్యుత్ భద్రత, నిర్వహణ పనులు, వర్షాకాల అత్యవసర సన్నద్ధత, సబ్‌స్టేషన్లు, పంపిణీ వ్యవస్థ పనితీరు పలు అంశాలపై సవివరంగా సమీక్షించారు. ఈ సందర్భంగా సీ.ఎం.డి పుల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్, ముఫ్త్ బిజ్లీ యోజన, పిఎం కుసుం, ఆర్డిఎస్ఎస్,సబ్ స్టేషన్ల పురోగతి తదితర పథకాల అమలు పురోగతిని సమీక్షించి, నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారులు కొత్త విద్యుత్ సర్వీస్ కనెక్షన్ కోసం ఇకపై ఈ-సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని సిఎండి తెలిపారు. ఉఉఉ.ఖజూఎజూఎవ్రీ.అఅ అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా ఏపిసిపిడిసిఎల్ మొబైల్ యాప్‌ను ఉపయోగించి ఇంటి నుంచే సులభంగా కొత్త విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ఆన్‌లైన్ సేవలను వినియోగించి సమయం, శ్రమను ఆదా చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని రకాల భద్రతా చర్యలను



కచ్చితంగా అమలు చేయాలని, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల నిర్వహణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. రెవెన్యూ వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వినియోగదారులకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సిఎండి పి. పుల్లారెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఫైనాన్స్ ఎస్.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ టెక్నికల్ ఆవుల. మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) టీవీఎస్ఎన్ మూర్తి, ప్రకాశం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగ్ ఎగ్జిట్.. సీఎస్కేకు కొత్త కోచ్ ఎవరు? తెరపైకి ధోనీ పేరును తీసుకొచ్చిన అశ్విన్!



చెన్నై సూపర్ కింగ్స్ తో సుదీర్ఘకాలం పాటు కొనసాగిన హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ప్రస్థానం ముగియడంతో, ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ఎల్లో ఆర్మీలో సరికొత్త చర్చ మొదలైంది. ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్ అందించిన ఫ్లెమింగ్, సీఎస్కే యాజమాన్యం పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో జట్టుకు కొత్త హెడ్ కోచ్‌గా ఎవరు వస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.

**ధోనీయే పర్ఫెక్ట్ ఛాయిస్:**

సిఎస్కే జట్టుతో ఎంఎస్ ధోనీకి అపారమైన అనుభవం ఉందని రవిచంద్రన్ అశ్విన్ తెలిపారు. స్టీఫెన్ ఫ్లెమింగ్ స్థానాన్ని భర్తీ చేయడానికి ధోనీ కంటే ఉత్తమమైన వ్యక్తి మరొకరు లేరని తేల్చి చెప్పాడు. చెన్నై ఫ్రాంచైజీలో ధోనీకి తిరుగులేని ఇమేజ్, టీమ్ సెలక్షన్, కీలక నిర్ణయాల్లో అతనికున్న పట్టు దృష్ట్యా కొత్తగా వచ్చే ఏ కోచ్‌కైనా ఒత్తిడి తప్పదన్నాడు. గత 17 ఏళ్లుగా ఫ్లెమింగ్-ధోనీ జోడి ఎంతో విజయవంతంగా సాగింది. ధోనీ మైండ్ సెట్‌ను ఫ్లెమింగ్ కరెక్ట్‌గా అర్థం చేసుకునేవాడు. ఇక ధోనీ గనుక కోచ్ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉంటే, సీఎస్కే మేనేజ్‌మెంట్ ఏమాత్రం ఆలోచించకుండా అతనికే పట్టం కట్టాలి.. ఒకవేళ ధోనీ కాదనుకుంటే, అతని ఇన్ఫ్లుయెన్స్‌కు లొంగకుండా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోగల ధీటైన వ్యక్తిని వెతకాలని ఆర్. అశ్విన్ వెల్లడించాడు.

**రేసులో హేమంగ్ బదానీ:**

ప్రస్తుతం స్టీఫెన్ ఫ్లెమింగ్ వారసుడిగా మాజీ భారత బ్యాటర్ హేమంగ్ బదానీ పేరు క్రికెట్ సర్కిల్స్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ కు హెడ్ కోచ్‌గా సేవలందిస్తున్న బదానీ వైపు సీఎస్కే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపుతున్నట్లు రూమర్స్ వస్తున్నాయి. అయితే, బదానీ కోచింగ్, అక్షర్ పటేల్ కెప్టెన్సీలో ఢిల్లీ క్యాపిటల్స్ 2025లో 5వ స్థానం, అలాగే ఐపీఎల్ 2026లో 6వ స్థానంతో సరిపెట్టుకుంది. సీఎస్కే మళ్లీ తన పూర్వ వైభవాన్ని అందుకోవాలని చూస్తున్న తరుణంలో, బదానీ రీసెంట్ ట్రాక్ రికార్డును యాజమాన్యం ఎంత వరకు పరిగణనలోకి తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

**ముగిసిన ఫ్లెమింగ్ అద్భుతమైన లెగసీ:**

2008లో ఆటగాడిగా ప్రస్థానాన్ని ప్రారంభించి, 2009 నుంచి సీఎస్కే హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ప్రస్థానం నిజంగా ఒక స్వర్ణ యుగం (+శీశ్రీనవఅ జుతీఖ) అని చెప్పాలి.. 17 ఏళ్ల సుదీర్ఘ కోచింగ్ కెరీర్‌లో చెన్నైని ఐపీఎల్ చరిత్రలోనే మోస్ట్ కన్సిస్టెంట్ టీమ్‌గా నిలబెట్టాడు.

టైటిల్స్ రికార్డు: ఫ్లెమింగ్ ఆధ్వర్యంలో సీఎస్కే ఏకంగా 5 ఐపీఎల్ ట్రోఫీలు, 2 ఛాంపియన్స్ లీగ్ టీ20 టైటిళ్లను గెలుచుకుంది.

ప్లేఆఫ్స్ రికార్డు: రికార్డు స్థాయిలో 12 సార్లు ప్లేఆఫ్స్‌కు చేర్చడమే కాకుండా, 10 సార్లు ఐపీఎల్ ఫైనల్స్ ఆడించిన ఘనత ఫ్లెమింగ్ దే.

ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ లో ఒక సరికొత్త రీబిల్డింగ్ ఫేజ్ (=వఎబఱశ్రీఉఱఅస్త్రూష్ఠుంవ) స్టార్ట్ కాబోతోంది. మరి ఈ నయా ఎరాను లీడ్ చేయడానికి ధోనీ పగ్గాలు అందుకుంటాడా, లేక సరికొత్త కోచ్ ఎంట్రీ ఇస్తాడా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది.

# విరాట్ కోహ్లీ సక్సెస్ రహస్యం అదే.. ఆసక్తికర విషయం చెప్పిన అభిషేక్ నాయర్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అపారమైన విజయాల వెనుక ఉన్న అసలు రహస్యం, తన ఆట పద్ధతులపై అతనికి ఉన్న అచంచలమైన నమ్మకమేనని భారత మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ అన్నాడు. గతంలో ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సమయంలో జరిగిన ఒక సంభాషణను గుర్తుచేసుకుంటూ, కోహ్లీ మైండ్‌సెట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ నాయర్ ఈ విషయాలను పంచుకున్నాడు.

కొన్నేళ్ల క్రితం ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లీ వరుసగా రెండుసార్లు డకౌట్ అయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అప్పుడే తాను భారత జట్టు సహాయక కోచ్ పదవి నుంచి తప్పుకున్నానని, అయినా కోహ్లీతో టచ్‌లో ఉన్నానని నాయర్ తెలిపాడు. "ఆ సమయంలో నేను కోహ్లీకి ఫోన్ చేసి, అంతా బాగానే ఉందా? ఏమైనా మాట్లాడాలనుకుంటున్నావా? అని అడిగాను. దానికి కోహ్లీ చాలా ప్రశాంతంగా 'అంతా బాగానే ఉంది. ఇదంతా ఆటలో భాగమే' అని సమాధానమిచ్చాడు" అని నాయర్ చెప్పాడు.ఆ తర్వాత తాను ఒక టెక్నికల్ విషయాన్ని గమనించానని, దాని గురించి చెప్పాలనుకుంటున్నానని కోహ్లీ అనుమతి కోరానని నాయర్ తెలిపాడు. "నేను 'ఒక విషయం గమనించాను. వింటావా?' అని అడిగాను. దానికి అతను నవ్వుతూ 'వద్దు, నేను నా పద్ధతిలోనే చేస్తాను' అని సున్నితంగా తిరస్కరించాడు. నాకు నవ్వొచ్చింది. ఆ తర్వాతి మ్యాచ్ అనంతరం నాకు అతడి నుంచి 'నేను నా పద్ధతిలోనే చేశాను' అనే సమాధానం వచ్చింది" అని నాయర్ ఆ సంభాషణను వివరించాడు.

ఈ ఒక్క సంఘటన విరాట్ కోహ్లీ ఎంతటి గొప్ప ఆటగాడో చెబుతుందని నాయర్ అభిప్రాయపడ్డాడు. "నా దృష్టిలో విరాట్ కోహ్లీ గొప్పతనానికి ఇదే నిదర్శనం. కఠిన సమయాల్లో ఎలా ఆడాలో గొప్ప ఆటగాళ్లకు బాగా తెలుసు. మనం విశ్లేషించగలం, ఊహించగలం. కానీ, వాళ్లు అంతర్జాతీయ స్థాయిలో పదేపదే రాణించి నిరూపించుకున్నారు. అందుకే విరాట్, రోహిత్ వంటి ఆటగాళ్లంటే నాకు అపారమైన గౌరవం" అని నాయర్ తెలిపాడు. తమ మీద తమకు ఉన్న ఈ నమ్మకమే వారిని మిగతా ఆటగాళ్ల నుంచి ప్రత్యేకంగా నిలుపుతుందని పేర్కొన్నాడు.

# భారత పేసర్ గుర్నూర్ బ్రార్‌కు డీమెరిట్ పాయింట్.. ఐసీసీ సీరియస్ వార్నింగ్!

ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద ఒక డీమెరిట్ పాయింట్ నమోదు

ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో బ్యాటర్ వైపు బంతి విసిరిన ఘటన

తప్పును అంగీకరించడంతో విచారణ లేకుండానే శిక్ష ఖరారు

రెండేళ్ల కాలంలో గుర్నూర్‌కు ఇదే తొలి తప్పిదం



భారత యువ ఫాస్ట్ బౌలర్ గుర్నూర్ సింగ్ బ్రార్‌పై ఐసీసీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు అతడికి అధికారికంగా హెచ్చరిక జారీ చేయడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్‌ను రికార్డుల్లో నమోదు చేసింది. ఈ మేరకు ఐసీసీ నేడు ఒక ప్రకటన విడుదల చేసింది.వివరాల్లోకి వెళితే.. ఈ నెల 14న ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 8వ ఓవర్లో బౌలింగ్ చేస్తున్న గుర్నూర్ బ్రార్, బంతిని అందుకుని బ్యాటర్ వైపు అనుచితంగా, ప్రమాదకరంగా విసిరాడు. ఇది ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.9ను స్పష్టంగా ఉల్లంఘించడమేనని మ్యాచ్ అధికారులు నిర్ధారించారు. 'అంతర్జాతీయ మ్యాచ్ సందర్భంగా క్రీడాకారుడిపై లేదా సమీపంలోకి అనుచితంగా, ప్రమాదకరంగా బంతిని విసరడం' ఈ నిబంధన పరిధిలోకి వస్తుంది.ఈ ఆరోపణలను ఆన్‌ఫీల్డ్ అంపైర్లు కుమార్ ధర్మసేన, మైక్ బర్న్స్, థర్డ్ అంపైర్ శామ్ నొగాజ్‌స్కీ, ఫోర్త్ అంపైర్ రస్సెల్ వారెన్ మోపారు. అయితే, గుర్నూర్ బ్రార్ తన తప్పును అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ప్రతిపాదించిన శిక్షకు అంగీకారం తెలపడంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే శిక్షను ఖరారు చేశారు. గత 24 నెలల కాలంలో గుర్నూర్‌కు ఇదే మొదటి తప్పిదం కావడం గమనార్హం.లెవల్ 1 ఉల్లంఘనలకు సాధారణంగా అధికారిక హెచ్చరిక నుంచి ఆటగాడి మ్యాచ్ ఫీజులో 50 శాతం వరకు జరిమానా, ఒకటి లేదా రెండు డీమెరిట్ పాయింట్లు విధించే అవకాశం ఉంటుంది. ఒక ఆటగాడి ఖాతాలో 24 నెలల వ్యవధిలో నాలుగు లేదా అంతకంటే ఎక్కువ డీమెరిట్ పాయింట్లు చేరితే, వాటిని సస్పెన్షన్ పాయింట్లుగా మార్చి నిషేధం విధిస్తారు. రెండు సస్పెన్షన్ పాయింట్లు ఒక టెస్టు లేదా రెండు వన్డేలు/టీ20ల నిషేధానికి సమానం. కాగా, ఈ సిరీస్‌లో తొలి వన్డేను 6 వికెట్ల తేడాతో గెలిచిన భారత్ 1-0 ఆధిక్యంలో ఉంది. నేడు కార్డిఫ్‌లో ఇరు జట్ల మధ్య రెండో వన్డే జరగనుంది.



సీరత్ కపూర్ సిల్క్ చీరలో టైమ్‌లెస్ గాంభీర్యంతో స్టన్ చేసింది

# చరణ్ 'పెద్ది'.. మేకర్స్ నిర్ణయం కలిసొచ్చినట్లుందే..



థియేటర్లలో మంచి విజయాన్ని అందుకున్న సినిమాలు ఓటీటీలో కూడా అదే రేంజ్ రెస్పాన్స్ ను అందుకోవడం రేర్. అయితే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పెద్ది విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. థియేట్రికల్ రన్ ముగిసిన తర్వాత నెట్ ఫ్లిక్స్ లోకి వచ్చిన ఆ సినిమా, అక్కడ కూడా మంచి వ్యూయర్ షిప్ తో దూసుకెళ్తోంది. ముఖ్యంగా ఓటీటీ కోసం కొన్ని కొత్త సీన్స్ యాడ్ చేయాలన్న మేకర్స్ నిర్ణయం సినిమాకు అట్రాక్షన్ గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన ఆ స్పోర్ట్స్ యాక్షన్ ఎంటర్టైనర్ థియేటర్లలో ఇప్పటికే భారీ వసూళ్లు సాధించి విజయాన్ని నమోదు చేసింది. ఆ సక్సెస్ కు కొనసాగింపుగా జూలై 9 నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ ప్రారంభమైన తర్వాత కూడా సినిమాకు మంచి రెస్పాన్స్ లభిస్తోంది. థియేటర్లలో చూసిన ప్రేక్షకులే మరోసారి ఓటీటీలో సినిమా చూడటం విశేషంగా మారింది.దీనికి ప్రధాన కారణంగా ఓటీటీ వెర్షన్ లో యాడ్ చేసిన ఎక్స్ ట్రా సీన్స్ అని తెలుస్తోంది. థియేటర్లలో లేని కొన్ని ఎమోషనల్, డ్రామాటిక్ మూమెంట్స్ ను ఓటీటీ కట్ లో చేర్చడంతో ఇప్పటికే సినిమా చూసిన వారిలో కూడా మళ్లీ ఆసక్తి పెరిగింది. అదే సమయంలో థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు కూడా ఇప్పుడు ఆ సినిమాను పెద్ద ఎత్తున చూస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా పెద్దిపై పాజిటివ్ రెస్పాన్స్ కనిపిస్తోంది.ముఖ్యంగా రామ్ చరణ్ నటన, పాత్రలోని భావోద్వేగాలు, యాక్షన్ సన్నివేశాలపై మళ్లీ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కథను దర్శకుడు మలిచిన తీరు, ఓటీటీ వెర్షన్ లో కనిపించిన కొత్త సీన్స్ సినిమాపై చర్చను మరింత పెంచాయి. డిజిటల్ ప్లాట్ ఫామ్ లో తొలి వారంలోనే పెద్దికి సుమారు 1.9 మిలియన్ వ్యూస్ వచ్చినట్లు సమాచారం. అదే సమయంలో భారత్ లో నెట్ ఫ్లిక్స్ ట్రెండింగ్ జాబితాలో టాప్ 10లో ఉండడం విశేషం.

మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. ప్రస్తుతం పెద్ది మూవీ సౌత్ లాంగ్వేజ్ లో మాత్రమే అందుబాటులో ఉండగా, హిందీ వెర్షన్ విడుదల కావాల్సి ఉంది. హిందీ వెర్షన్ స్ట్రీమింగ్ ప్రారంభమైన తర్వాత వ్యూయర్ షిప్ మరింత పెరిగే అవకాశముందని అంచనాలు వెలువడుతున్నాయి. సినిమా థియేటర్లలో విజయవంతమైతే ఓటీటీలో కూడా అదే కట్ విడుదల చేయడం కామన్. కానీ పెద్ది విషయంలో మాత్రం ప్రేక్షకులకు కొత్త ఎక్స్పీరియన్స్ కలిగించేలా కొత్త సీన్స్ యాడ్ చేయడం మేకర్స్ తీసుకున్న తెలివైన నిర్ణయంగా కనిపిస్తోంది.అదే ఇప్పుడు మరోసారి సినిమాపై ఆసక్తిని పెంచి, డిజిటల్ ప్లాట్ ఫామ్ పై కూడా మంచి రిజల్ట్స్ తీసుకొస్తోంది. ఇప్పటికే థియేటర్లలో సత్తా చాటిన పెద్ది.. ఇప్పుడు ఓటీటీలోనూ అదే జోరును కొనసాగిస్తోంది. రానున్న వారాల్లో ఆ సినిమా వ్యూయర్ షిప్ మరింత పెరిగి కొత్త రికార్డులు సృష్టిస్తుందా? లేదా అనే ఆసక్తి సినీ ప్రియుల్లో నెలకొంది. ప్రస్తుతం ట్రెండ్ చూస్తే.. మేకర్స్ తీసుకున్న చిన్న నిర్ణయం సినిమాకు మరో విజయాన్ని అందించినట్లే కనిపిస్తోంది.



సాక్షి మాలిక్ అద్భుతమైన గ్లామరస్ లుక్‌లో తలదాచుకుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com